

5

ఎపి శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం

# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 349 గురువారం 30 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# కుంభమేళాలో తొక్కిసలాట



PTI

- త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట
- 100 మందికి పైగా గాయాలు
- మోనీ అమావాస్య సందర్భంగా
- 10 కోట్ల మంది భక్తుల రాక
- రద్దీ కారణంగా బారికేడ్ల విరగడంతో ప్రమాదం
- స్పందించిన ముఖ్యమంత్రి యోగి అదిత్యనాధ్
- త్రివేణి సంగమ ఘాట్ లో స్నానాలు నిషేధం
- ఇతర ఘాటలకు భక్తుల మళ్లింపు
- ఇప్పటికే 8 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రధాని, రాష్ట్రపతి ఘటనపై దిగ్భ్రాంతి
- ప్రయోగ రాజ్ కు రైళ్లు, బస్సు సర్వీస్ లు రద్దు



## 20 చేరిన మరణాలు

### కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు

ప్రయోగరాజ్ జనవరి 29(జర్నలిస్ట్ వార్త): -ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మహా కుంభ మేళా లో అపశృతి చోటు చేసుకుంది. త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 20మంది భక్తులు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని మూడో అమృత స్నానం కోసం పెద్ద సంఖ్యలో ప్రయాగ్రాజ్ కు భక్తులు తరలిరావడంతో బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో సెక్టార్-2లోని భక్తుల తాకిడికి బారికేడ్లు విరిగి భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 20 మంది మృతిచెందగా .. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన సిబ్బంది.. గాయపడిన వారిని చికిత్స కోసం అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన జరిగిన వెంటనే త్రివేణి సంగమం ఘాట్ ను మూసివేశారు. ఈ ఘాట్ కు భక్తులు రావద్దని, ఇతర ఘాట్ లలో పుణ్య స్నానాలు ఆచరించాలని మైకులలో ప్రచారం చేశారు.

మిగతా 2లో



## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ...

- ఇస్రో వందో ప్రయోగం జీఎస్ఎల్‌వీ-ఎస్15విజయవంతం..
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్‌వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం

2లో

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ఫిబ్రవరి 27న పోలింగ్ మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు

తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు



2లో



## నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం

క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యం

రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్

సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి29(జర్నలిస్ట్ వార్త): క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. మిగతాది 2లో...

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు





ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ

- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జనవరి 29(జర్నలిస్ట్ వార్త): పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది.

## పరువు కోసమే హత్య

యువకుడిని హతమార్చి రాత్రంతా

కారులో నిందితుల షికారు

ఆరుగురు నిందితులను రిమాండ్‌కు

తరలించిన పోలీసులు



## ఆన్‌లైన్ మోసాల గుట్టురట్టు

8 రాష్ట్రాల్లో ఆపరేషన్‌తో బట్టబయలు

- దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు

తెలంగాణలో 74 .. హైదరాబాద్‌లో 33

మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్

వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

# పిజి మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదు

### కోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ :జనవరి 29(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర కోటా కింద పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) వైద్య కోర్సుల్లో సీట్లకు నివాస ఆధారిత రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. అది రాజ్యాంగంలోని అధికరణం 14కు విరుద్ధం అని కోర్టు స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాలకు గతంలో కేటాయించిన 50శాతం కోటాల కింద పిజి వైద్య కోర్సుల్లో ప్రవేశం ప్రతిభ ఆధారంగా అంటే నీట్ స్కోర్లపై మాత్రమే జరగవలసి ఉంది కనుక కోర్టు తీర్పు కీలకమైనది. భారత పౌరు లు, నివాసులుగా 'మనకు ఎక్కడైనా నివాసం ఎంచుకునే హక్కు ఉన్నది. భారత్ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును కూడా రాజ్యాంగం మనకు కల్పిస్తోంది' అని న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, సుధాం శు ధులియా, ఎస్‌విఎన్ భట్టితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'మనం అంతా భారత భూ భాగంలో స్థానికులమే. ప్రొవిన్షియల్ లేదా రాష్ట్ర స్థానికత అనేది ఏదీ లేదు, ఒకే ఒక స్థానికత ఉన్నది. మనం అంతా భారత్ వాసులం. భారత్‌లో ఎక్కడైనా నివా సం ఎంచుకునే, దేశంలో ఎక్కడైనా వర్తకం, వృత్తి చేసే హక్కు మనకు ఉన్నది' అని కోర్టు వెల్లడించింది.



# మహా కుంభమేళాలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

ఇది ఇలా ఉంటే . ఈ ఘటన పట్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో సంగం ఒడ్డున జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సంగం, అఖారా మార్గ్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉందని తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూ, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భక్తులు ఎక్కడ ఉన్నా అక్కడే స్నానం చేయొచ్చని, ప్రత్యేకంగా త్రివేణి సంగమం వద్దకే రావాల్సిన అవసరం లేదని సీఎం యోగి తెలిపారు.



## ఏకంగా 8 కోటి పుణ్య స్నానాలు..

మీడియాతో మాట్లాడిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. మహాకుంభం మేళాలో నిన్న ఒక్కరోజే 5.5 కోట్ల మంది పవిత్ర స్నానం చేశారని వెల్లడించారు అలాగే మోనీ అమవాస్య సందర్భంగా సుమారు 10 కోట్ల మంది భక్తులు రానుండటంతో రద్దీ వల్ల సంగం వద్ద ఒత్తిడి పెరిగిందని చెప్పారు. పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, భక్తుల భద్రత కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బుధవారం ఉదయం అఖారా మార్గ్‌లోని బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించిన భక్తుల కారణంగా తొక్కిసలాట జరిగిందని సీఎం యోగి వివరించారు. ఈ ఘటనలో కొందరు భక్తులు గాయపడగా, వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. స్థానిక పరిపాలనా అధికారులు భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారని చెప్పారు. ఇక నేటి ఉదయానికే వివిధ ఘాట్ లలో సుమారు ఎనిమిది కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారన్నారు.

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాటతో అఖాడా పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా అమృత స్నానాలు ఆచరించాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకుంటున్నట్లు పరిషత్ అధ్యక్షుడు రవింద్ర పూరి వెల్లడించారు. వసంత పంచమి రోజున స్నానానికి రావాలని విజ్ఞప్తి చేశారు. నాగసాధువులు, అఖడాలు తమ తమ గుడారాలలోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. “ఈ సంఘటన జరిగినందుకు మేము బాధపడుతున్నాము. వేలాది మంది భక్తులు మా వెంట ఉన్నారు%ొ% ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ రోజు స్నానంలో అఖాడా పరిషత్ పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాం. ప్రజలకు నా విజ్ఞప్తి, ఈ రోజు కాకుండా వసంత పంచమి రోజు స్నానానికి రావాలి” అని పూరి చెప్పారు.

## రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ప్రయాగ్జ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, ఈ ఘటన కలచివేసిందని, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోన్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. “ప్రయాగ్జ్ మహా కుంభమేళా లో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాఅని ట్విట్ చేశారు.

## నిర్వహణ లోపంతోనే తొక్కిసలాట -రాహుల్ గాంధీ

ఈ ఘటన పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడ్డ వాళ్లు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందజేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. నిర్వహణ లోపలే దీనికి కారణమని రాహుల్ గాంధీ, ఖర్గే వ్యాఖ్యానించారు. అమృత్ స్నాన్ చేయడానికి దేశం నలుమూలల నుంచి కోట్లాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. సామాన్య భక్తుల కంటే వీఐపీల సేవలో అధికారులు తరించారని విమర్శించారు. మహా కుంభమేళా ముగియడానికి ఇంకా చాలా సమయం ఉందని, అమృత్ స్నాన ఘడియలు, తేదీలు ఇంకా ఉన్నాయని, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. వీఐపీ కల్చర్‌కు ఫుల్ స్టాప్ పెట్టాలని, సామాన్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షతగాత్రులకు వీలైనంత సహాయం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ప్రత్యక రైళ్లు.. బస్సులు రద్దు

మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళా లో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట తో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారుల నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు.

పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాటు భక్తులు వస్తున్న వాహనాలు, బస్సులను ప్రయాగ్జ్ సరిహద్దుల్లో 24 గంటల పాటు నిలిపివేశామన్నారు జిల్లా మేజిస్ట్రేట్ దినేష్ చంద్ర పేర్కొన్నారు. కుంభమేళా ప్రాంతంలో ఇప్పటికే పది కోట్ల మంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తుండడంతో 24 గంటల పాటు ఇతరులను అనుమతించట్లేదని పేర్కొన్నారు. మరోవైపు.. ఇతర ప్రాంతాల నుంచి ప్రయాగ్ కు వస్తున్న రైలు సర్వీస్ లను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు అయితే ప్రయోగలో రద్దీ దృష్ట్యా దీన్ దయాళ్ స్టేషన్ లోనే నిలిపివేస్తున్నామన్నారు.. ఇక్కడ పరిస్థితి చక్కబడిన తర్వాతే రైళ్లను ప్రయోగకు నడుపుతామన్నారు.. ఇక తిరుగు ప్రయాణం కోసం ప్రయాగ్రాజ్ నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా దాదాపు 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశామన్నారు. రైల్వేస్టేషన్లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు.

# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి

అమరావతి,జనవరి 29(జర్నలిస్ట్ వార్త):

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్వీ-ఎఫ్ 15).. తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు.కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎస్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

అమరావతి,జనవరి 29(జర్నలిస్ట్ వార్త):

ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

# పరువు కోసమే హత్య

- యువకుడిని హతమార్చి
- 100 కిలోమీటర్లు రాత్రంతా
- కారులో షికారు చేసిన నిందితులు
- ఆరుగురు నిందితుల
- ఎరిమాండ్‌కు తరలింపు
- హత్యకు ఉపయోగించిన
- కారు, కత్తి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం
- యువకుడిని హతమార్చి రాత్రంతా
- కారులో నిందితుల షికారు
- ఆరుగురు నిందితులను రిమాండ్‌కు
- తరలించిన పోలీసులు



సూర్యాపేట: (జర్నలిస్ట్ వార్త):

పరువు కోసం నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నారు. పెద్దలను కాదని కులాంతర వివాహం చేసుకున్న ఓ యువకుడి ప్రాణాలను పరువు నిలబెట్టుకునేందుకు నాయనమ్మ రాసిన రక్త చరిత్ర రెండు రోజుల క్రితం యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటిని హతమార్చిన ఘటన తెలిసిందే. ఈ హత్య కేసులో నిందితులను సూర్యాపేట రూరల్ పోలీసులు రెండు రోజుల్లోనే ఛేదించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి సన్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలోని మామిళ్లగడ్డకు చెందిన కృష్ణ అలియాస్ బంటిని పిల్లలమర్రి గ్రామానికి చెందిన భార్గవి వివాహం చేసుకుంది. మనుమరాలు భార్గవి కులాంతర వివాహం చేసుకున్న నాటి నుంచి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మ ఎలాగైనా బంటిని హతమార్చాలని మనుమళ్లకు పదే పదే చెప్పింది. మనుమళ్లతో పాటు ఆమె కుమారుడు సైదులుకు కూడా చెప్పడంతో తండ్రి, కుమారులు ఎలాగైనా బంటిని హతమార్చాలని రెండు నెలలుగా ప్లాన్ చేస్తూనే ఉన్నా రు.బంటి భార్గవిని వివాహం చేసుకొని సూర్యాపేట పట్టణంలో నివాసం ఉంటున్నాడు. భార్గవి కు టుంబ సభ్యులు మనసులో పెట్టుకుని బంటిని ఎ లాగైనా చంపేయాలని ప్లాన్ ప్రకారం హత్యచేశా రు. హత్యకు ఉపయోగించిన కారు, కత్తి, ఐదు సె ల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బంటిని హత్య చేసిన వారిలో భార్గవి తండ్రి కోట్ల నవీన్, సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డకు చెం దిన రౌడీషీటర్ బైరు మహేష్, కోట్ల సైదులు, కోట్ల వంశీ, కోట్ల బుచ్చమ్మ, నల్లగొండ పట్టణానికి చెం దిన నువ్వుల సాయిచరణ్ బంటిని హత్య చేశారు. వీరిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మూడుసార్లు స్కెచ్ ఫెయిల్ అయిన తర్వాత మహే ష్, నవీన్, వంశీ.. మహేష్ పొలం వద్ద కలుసుకుని ఈసారి ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని ఎట్టకేలకు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ కేసును ఛేదించిన డిఎస్‌పి రవి, రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్‌ఐ బాలు నాయక్, సిబ్బంది కృష్ణ, కరుణాకర్, ఉమామహేష్, వేణును ఎస్‌పి అభినందించారు.

# నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణం గా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సిహిస్తుందని మంత్రి చెప్పారు. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

### ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ - మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో పల్లెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

# పులిగుండల ప్రాజెక్టు కు సందర్శకులు పెంచేలా చర్యలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రకృతి సోయగంతో కనువిందు చేస్తున్న పులిగుండల ప్రాజెక్టు ఎకో టూరిజంను ఫిబ్రవరి నుండి ప్రారంభానికి సన్నాహాలు**

**-అడవులను, ప్రాణవాయివు ఇచ్చే ప్రకృతిని మనం కాపాడుకోవాలి**

**-అడవి మార్గంలో కాలినడకన పులిగుండల ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా కలెక్టర్**



పెనుబల్లి/జనవరి29(జర్నలిస్ట్ వార్త): పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు.

సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువు, గుట్టల నుండి జాలూవారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం, పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు, అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, అటవీ రేంజ్ అధికారి జి. ఉమా , డిఆర్ఓ రాంసింగ్,డిఆర్ఓ సురేష్ అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్







బోథ్/జనవరి29(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండలంలోని దన్నూర్ గ్రామంలో గత కొన్ని రోజుల నుండి బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి చొరవతో జరుగుతున్న అంబెద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బుధవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయనిఅన్నారు. దన్నూర్ ఫ్రెండ్స్ యూత్ కి మొదటి బహుమతిగా రూ. 25,000 రూపాయలు,ట్రోఫీ అలాగే రెండవ బహుమతి దక్కించుకున్న అంబెద్కర్ యూత్ కి 15,000రూపాయలు,ట్రోఫీ ని అందజేశామని తెలిపారు . ఈ సందర్భంగా బహుమతుల దాత బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ని ఎమ్మెల్యే అభినందించారు. యువకులకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. యూత్ సభ్యులు ఎమ్మెల్యే కి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, యువనాయకులు బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం





తల్లాడ/జనవరి29(జర్నలిస్ట్ వార్త): తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో లూర్దు మాతజడ్పీహెచ్ఎస్ స్కూల్ లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపురం లూర్దు మాత జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు పూర్వ విద్యార్థి కర్నాటి లక్ష్మారెడ్డి , వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి ఇద్దరూ సంయుక్తంగా స్కూల్లో చదువుకునే 10వ తరగతి పిల్లలకు స్టడీ అవర్లో మంచిగా చదువుకోవాలని వారికి అల్పాహారం, ఆర్థిక సహాయం అందజేశారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జివిస్టి కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ స్కూల్లో చాలామంది పేద విద్యార్థులు ఉన్నారు వారికి చదువుకునే టైంలో విద్యార్థులకు అల్పాహారం స్పాన్సర్ చేయటం మంచి కార్యక్రమం తల్లాడ క్లబ్ వారు సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొవలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కటిక వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, స్కూల్ హెచ్ఎం ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం

**- పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ - మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి సంతాపం**





వరంగల్ బ్యూరో/జనవరి29(జర్నలిస్ట్ వార్త): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్లో బుధవారం మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అటవీ, దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి సంతాపం ప్రకటించారు. అనంతరం సర్వసభ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి ప్రవేశపెట్టిన పలు బిల్లులకు ఆమోదం తెలిపారు. 13 డివిజన్ల పరిధిలోని విలీన గ్రామాలలో సీసీ రోడ్లు అండ్ డ్రైనేజీల కోసం నిధులు కేటాయించి, సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేలు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత ఫోన్ కాల్స్ నమ్మి మోసపోవద్దు

**- హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి**



హనుమకొండ బ్యూరో/జనవరి 29(జర్నలిస్ట్ వార్త): వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసపూరిత వ్యక్తులు తయారయ్యారని బుధవారం హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అయ్యప్ప అన్నారు. రెగ్యులర్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వ్రాత పరీక్ష రాసినటువంటి అభ్యర్థులకు ఎన్ హెచ్ ఎం నుంచి మాట్లాడుతున్నామని ఫోన్ కాల్స్ వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి ఫోన్ కాల్స్ నమ్మి మోసపోవద్దని డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టుల పోస్టులకు వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగిందని చెప్పారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు ఇలాంటి ఫేక్ కాల్స్ చేస్తున్నారని వివరించారు. ఎవరు వీటిని నమ్మి మోసపోవద్దని పరీక్షలు వ్రాసిన అభ్యర్థులకు సూచించారు. ఎవ్వరికైనా ఇలాంటి రాంగ్ కాల్స్ వచ్చినట్లయితే వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని కోరారు.

# ఆడె గజేందర్‌ను శాలువాలతో సత్కరించిన రైతు సంఘాల నాయకులు





బోథ్/ జనవరి29(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ సేవలు అభినందనీయమని కిష్టాపూర్ శివారు రైతులు, మహాలక్ష్మి ఆలయానికి వచ్చే భక్తులు, చుట్టు ప్రక్కల రైతులు అన్నారు. ఈ సందర్భంగా రైతులు ఆయనకు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడె గజేందర్‌ను బుధవారం స్థానిక మహాలక్ష్మి ఆలయం ముందు సన్మానించారు. స్థానిక రైతులు ఎన్నో ఏళ్లుగా పడుతున్న ఇబ్బందులను ఉమేష్? దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించినందుకు ఆయనకు కృతజతలు తెలిపారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ఆలయం నుంచి మోడల్ స్కూల్ వరకు, బోథ్ పాత అంగడిబజార్ కబ్రస్తాన్ నుంచి కిష్టాపూర్ శివారం పొలాల వరకు వెళ్లే దారులను చదును చేయించి తన సొంత నిధులతో మోరం రోడ్లు వేయించారు.ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్? ఛైర్మన్ బోడ్డు గంగారెడ్డి, రైతులు పూంద్రు సుభాష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, అనిల్ రెడ్డి, సుహాస్‌రెడ్డి, విలాస్‌రెడ్డి, లింగారెడ్డి, నవీన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల యువకుల్లో క్రీడా నైపుణ్యతను పెంపొందించేందుకే క్రికెట్ క్రీడోత్సవాలు

రాయపర్తి/జనవరి 29(జర్నలిస్ట్ వార్త):గ్రామీణ ప్రాంతాల యువకుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు క్రికెట్ పోటీలు దోహదపడతాయని బుధవారం నిర్వాహకులు ఉల్లె%శీ%గుల శివమణి, బొమ్మినేని గౌతమ్ రెడ్డి, గబ్బేట ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండలంలోని మైలారం గ్రామంలో ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకార సారధ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను ఫిబ్రవరి 2న ప్రారంభించనున్నట్లు తెలిపారు. గెలిచినా టీమ్ లకు మొదటి బహుమతి 30,000 రూపాయలు,ద్వితీయ బహుమతి 15,000 రూపాయలు,తృతీయ బహుమతి 5000 రూపాయలు అందజేస్తామని తెలిపారు.పోటీలలో పాల్గొనే జట్టు ఎంట్రీ ఫీజు 1000 రూపాయల మేనేజ్మెంట్ కు కట్టి పోటీలో పాల్గొనాలని అన్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత



**రాయపర్తి/ జనవరి29(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆశ వర్కర్ గట్ల రేణుక తల్లి సంగ అనసూర్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎనగందుల మహేందర్ తండ్రి ఎనగందుల నారాయణ అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాలకు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో వేరు వేరుగా 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులను మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య,పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకన్న, గుడెల్లి వెంకటయ్య,కోలా సంపత్, ఎల్లస్వామి, చిర్ర దర్గయ్య, గట్ల ప్రభాకర్, గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ గురుకులంలో టి.జి.టి. ఇంగ్లీష్ పోస్టుకు అప్లై చేసుకోండి

బోథ్/జనవరి29(జర్నలిస్ట్ వార్త): స్థానిక బోథ్ గురుకుల పాఠశాల బాలికలు బోథ్ లో టీ.జి.టి. ఇంగ్లీష్ పోస్ట్ ఖాళీ ఉంది.అర్హత ఉన్న అభ్యర్థులు అప్లై చేసుకోవాలని బోథ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జీ. సంగీత బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. క్వాలిఫికేషన్ (ఎం ఏ బిఈడి /బిఏ బిఈడి) ఉండాలి అని తెలిపారు.జీతం18,200రూపాయలు.అప్లైచేసుకునే అభ్యర్థులు బోథ్ గురుకుల పాఠశాలలో అప్లై చేసుకోగలరు అని తెలిపారు. మహిళా అభ్యర్థులకె ప్రాధాన్యత ఉంటుంది అని తెలిపారు.

# పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



రాయపర్తి/జనవరి 29(జర్నలిస్ట్ వార్త):రైతులు పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.బుధవారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు పుల్లూరు దామోదర్,ఎండీ ఖాజా మియా,ఎద్దు శ్రీను,నాను నాయక్, పశువైద్యాధికారి శృతి,డాక్టర్ యం.రాజేందర్,సుధారాణి,గోపాలమిత్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి అభిషేకం చేసిన సోనాల మండల ఆదివాసి నాయకులు



బోథ్/జనవరి29(జర్నలిస్ట్ వార్త): సోనాల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కచిత్రపటానికి ఆదివాసి నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవలే ప్రజలకు ఎంతో మేలు చేసే పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, పథకాలు ప్రవేశపెట్టి ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని పేదలకు వరం లాంటిదని, రేషన్ కార్డులు గత కొన్ని సంవత్సరలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకుండా ప్రజల్ని మోసం చేసిందని,రేవంత్ రెడ్డి ప్రతి పేదలకు రేషన్ కార్డు అందించారన్నారు. పేద ఆదివాసి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆదివాసి అభివృద్ధికి పాటు పడుతున్న సీతక్క కి,బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇశ్రు పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి బత్తుల రమేష్, దేవిదాస్ లాలూ రామ్ శ్రీధర్ ముండే, కసిరి శంకర్ బండు జాకేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్వానం





బోథ్/జనవరి29(జర్నలిస్ట్ వార్త): బోథ్ పట్టణ సినిమా టాకీస్ ఆవరణలో గల శ్రీ కొట్టాల పోచమ్మ దేవాలయం నూతన హంగులతో, నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం 30, 31 ఫిబ్రవరి 1 మూడు రోజులు ఘనంగా ఆలయ కమిటీ, పట్టణ ప్రజలు నిర్వహించనున్నారు. బోథ్ పట్టణ, పరిసర ప్రాంత భక్తులు అత్యధిక పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ కోరుకుంటుంది

## అండర్ -19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీల్లో రాణిస్తున్న గొంగడి త్రిషకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందన

### -ప్రపంచం గర్వించస్థాయికి ఎదగాలని ఆకాంక్ష



సత్తుపల్లి/జనవరి29(జర్నలిస్ట్ వార్త): త్రిష అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలకు ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లోనూ రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిందని కొనియాదారు. ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు, ఈ సందర్భంగా త్రిష లాగా ఇంకా మన తెలంగాణ నుంచి అనేకమంది మహిళలు త్రిషను స్ఫూర్తిగా తీసుకొని అంతర్జాతీయ క్రికెట్లో అలాగే అన్ని క్రీడల్లో రాణించాలని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.

# పంట పొలాలు గా మారిన క్రీడా ప్రాంగణం



కల్లూరు/జనవరి29(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం పూర్తిగా నీటిమయం విద్యార్థులు ఆటలు ఆడుకొనుటకు తీవ్ర ఇబ్బందులు కు గురవుతున్నారు. వాష్ రూమ్ లకు వెళ్ళుటకు వీలు లేకుండా విద్యార్థులు ఇబ్బందుపడుతున్నట్లు ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుదర్శన్ రావు తెలిపారు. పేరువంచ గ్రామపంచాయతీ లో గల ప్రాథమిక ఉన్నంత పాఠశాలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నట్లు గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు తెలుపుతున్నారు.స్కూలు ఆవరణం చుట్టుపక్కల వరి పొలాలు ఎక్కువగా ఉండటం వల్ల పొలాలకు పెట్టిన నీరు ఎక్కువ అవడం వల్ల ఆ నీరు స్కూలు క్రీడా ప్రాంగణంలోకి చేరి పూర్తిగా క్రీడా ప్రాంగణం బురదమయం అవుతుంది, పిల్లలు ఆడుకొనుటకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై సంబంధించిన అధికారులు స్పందించి స్కూలు ఆవరణం లోకి నీరు చేరే ప్రదేశాల ను గుర్తించి ఊట కాలువను తీసి పక్కనే ఉన్న ఊర చెరువు కి వెళ్లే కాలువకి కలిపి స్కూలు ఆవరణంలోకి నీటిని చేరకుండా చూడాలని ఆ స్కూల్ లోని విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



# వేల గొంతులు.. లక్ష డప్పుల సభకు

## సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారపోగు వెంకట్ సహకారం

### -సన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు





తల్లాడ/జనవరి29(జర్నలిస్ట్ వార్త):

ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో తలపెట్టిన వేల గొంతులు, లక్ష డప్పుల బహిరంగ సభకు సర్పంచుల పోరం సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్ తన సహకారాలను అందించారు. బుధవారం తల్లాడ మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు 5వేలు చొప్పున పంపిణీ చేశారు.ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్, జిల్లా దారెల్లి వెంకటేశ్వరరావు సమక్షంలో ఆ గ్రామాల బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా వెంకట్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ప్రతి గ్రామం నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి హైదరాబాదు దద్దరిల్లేలా సభ గిన్నిస్ రికార్డుల్లో నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార పోగు ప్రసాద్, గుడ్ల



నరసింహారావు ,బాబు అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### - రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్





**వరంగల్ బ్యూరో జనవరి29(జర్నలిస్ట్ వార్త):**

జిల్లాలో నిర్మాణమౌతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయనను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ తో కలిసి నిర్మాణ



పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2021లో చేపట్టిన భవన నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఇంకా ఏ ఏ పనులు పెండింగ్ లో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 56 ఎకరాలల్లో 24 అంతస్తులతో నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ అండ్ బి ఎస్ఈ రాజేశ్వర్ రావు, సీఈ నాగేంద్రనాథ్, డిఈ జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగాటెక్స్ టైల్ పార్కు పనులపై సమీక్ష సమావేశం

## - పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారి



వరంగల్ బ్యూరో/జనవరి 29(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిస్టిక్ ఫారెస్ట్ అధికారి అనూజ్ అగర్వాల్ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెక్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, అదేవిధంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఏకోటెక్ వైస్ ప్రెసిడెంట్ కే.ఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ సేకరణ వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని, స్కూల్స్, కాలేజీలలో పబ్లిక్ ఎక్కువగా ఉండే ముఖ్య కూడళ్లలో ఎక్కడైనా వన్ టైం యూజ్ ప్లాస్టిక్ సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కి బస్సుసౌకర్యం కల్పించాల్సిందిగా విన్నవించగా అందుకు కలెక్టర్ జి.ఎం.ఆర్.టి.సికి ప్రతిపాదనలు పెట్టండని సంబంధిత అధికారులను సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలలో ప్లాస్టిక్ స్టోరేజ్ కి ప్లాస్టిక్ డస్ట్ బిన్ కోకోకోలా బాటిల్స్ డిజైన్ లో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసినట్లయితే అందులో ప్లాస్టిక్ సేకరించడం ఈజీగా ఉంటుందని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ త్వరగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో డైరీ ఫార్మ్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని డిఆర్డిఓ పిడి కౌసల్యాదేవికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యా దేవి, జిల్లా ఆర్టికల్చర్ అధికారి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేవీ సైనికుని భౌతిక దేహానికి నివాళులు

## : వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్



హనుమకొండ/జనవరి29(జర్నలిస్ట్ వార్త): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ, డివిజన్ హసన్ పర్తి గ్రామానికి చెందిన ఆకుల వంశీకృష్ణ(ఇండియన్ కోస్ట్ గార్డ్) నేవీ సైనికుడు గుజరాత్ రాష్ట్రంలో పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధిత కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సైనికుని భౌతిక దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 66వ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, నేవీ అధికారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవన నిర్మాణ ప్రారంభానికి సిద్ధం చేయండి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





వరంగల్ బ్యూరో/జనవరి29(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవనాన్ని త్వరితంగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. బుధవారం వరంగల్ దేశాయిపేట శివాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో 4 కోట్లరూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఉద్యోగినుల గృహ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, భవనం నిర్మాణం దాదాపుగా పూర్తయినందున ఫినిషింగ్ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, మహిళ ప్రాంగణ మేనేజర్ జయశ్రీ, తహశీల్దార్ ఇక్బాల్, మెప్మా డీఎంసీ రేణుక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసి మృతి

హైదరాబాద్,జనవరి 29((జర్నలిస్ట్ వార్త):



అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన యువకుడు మృతి చెందాడు. ఖైరతాబాద్ ఎం.ఎస్ మక్తాకు చెందిన మహమ్మద్ వాజిద్ ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వాజిద్ స్వయం కృషితో పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూనే విద్యాభ్యాసం కొనసాగించాడు. గతంలో కాంగ్రెస్‌పార్టీ ఖైరతాబాద్ డివిజన్ యువజ నాయకుడిగా కూడా పని చేశాడు. ఎన్ఆర్ఐ కాంగ్రెస్ మైనారిటీ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. భారత కాలమానం ప్రకారం.. బుధవారం ఉదయం చికాగాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాజిద్ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులకు సమాచారమందింది. సికింద్రాబాద్ ఎంపీ అనిల్ కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎపి శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం

హైదరాబాద్,జనవరి 29(జర్నలిస్ట్ వార్త):




దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శకనికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ప్రభుత్వం రాష్ట్రంలోని చేతి వృత్తుల కళలకు ప్రాముఖ్యత చాటుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవానికే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమాల్లో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగ్ధులై ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివృత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో,అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం తీసుకురావాల్నే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటం ముందు వినాయకుడు, చివరలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఎత్తయిన రూపాలతో ఇరువైపులా బొబ్బిలి వీణలు, తెలుగువారి కట్టుబొట్టు ప్రతిబింబించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం కట్టుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం రూపాన్ని చూసి పులకించిపోయారు. ఏటికొప్పాక శకటానికి బహుమతి రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- విద్య సంస్థలకు కిరాణ షాపులు 100 మీటర్ల దూరంలో ఉండాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో/జనవరి 29(జర్నలిస్ట్ వార్త): జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణపై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు.విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల మేరకు ఎలాంటి కిరాణా షాపులు ఉండకూడదనే నిబంధనను పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘావేసి, తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ తగు సూచనలు చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లుగా విద్యార్థినీ విద్యార్థినులను ఏర్పాటు చేసి, వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి, కౌన్సిలింగ్ ఇప్పించే ఇలా చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి మాధవ రావును ఆదేశించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ లను ఊహించలేని విధంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల గుట్టురట్టు

**8 రాష్ట్రాల్లో ఆపరేషన్‌తో బట్టబయలు - దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు**

**తెలంగాణలో 74 .. హైదరాబాద్‌లో 33 కేసులు - మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు**

**కొన్ని కేసుల్లో బ్యాంకు ఉద్యోగులే నిందితులు - వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్**

హైదరాబాద్,జనవరి 29(జర్నలిస్ట్ వార్త):



అమాయకులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్ జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు కాగా.. వాటిలో తెలంగాణలో 74 కేసులు.. హైదరాబాద్‌లో 33 కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ మోసాల కారణంగా.. రూ. 88.3 కోట్ల మేర బాధితులకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ఈ కేసుల్లో మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేశామని వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురు కీలక సూత్రదారులు ఉన్నారన్నారు. ముంబైకి చెందిన చెందిన జునైద్ నగదును.. క్రిప్టో కరెన్సీకి మారుస్తున్నాడని వివరించారు. ఆ క్రమంలో డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు వైద్యులు మోసపోయారని విశదీకరించారు. గుర్తు తెలియని యాప్స్, గ్రూప్స్‌లో చేరవద్దంటూ ప్రజలకు సీవీ ఆనంద్ సూచించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌తో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక సైబర్ క్రైం విషయంలో అవగాన చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ సుప్రీంకోర్టు పేరుతో ఫేక్ ఆర్డర్ తయారు చేశారన్నారు. అలాగే మీ కేసు క్లోజ్ చేస్తాం నగదు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడంతో.. మూడు కోట్ల ఎఫ్‌డీలను నిందితులకు చెల్లించారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇక ఈ వ్యవహారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సైతం సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి అన్ని బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారని వివరించారు. అయితే సైబర్ క్రైం అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని బ్యాంకు ఆధికారులకు ఆయన సూచించారు. దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేశామని.. ఆ నివేదిక అందజేసిన వెంటనే చర్యలు చేపడతామని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇక నిందితులు మూడు రకాల సైబర్ క్రైమ్‌కు పాల్పడ్డారని వివరించారు. ఇందులో 52 మంది నిందితుల ప్రమేయం ఉందన్నారు. అలాగే ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. ఫేస్ బుక్ బ్రౌజింగ్‌తోపాటు వాట్సప్ గ్రూప్ ద్వారా నిందితులు ఆకర్షిస్తున్నారన్నారు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని రూ. 93 లక్షల ట్రేడింగ్ ఫ్రాడ్ చేశారన్నారు. మరో బాధితుడు అయితే.. రూ. 2.06 లక్షల మేర విడతల వారీగా నగదు కోల్పోయాడన్నారు. అనీషా యాప్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో ఇన్వెస్ట్ చేసి మోసపోయాడరన్నారు. మ్యూల్ అకౌంట్ ఓపెన్ చేసి.. బ్యాంకు అధికారుల సహకారంతో ఫ్రాడ్ చేస్తున్నారని చప్పారు. విద్యావంతులు సైతం మోసపోతున్నారని చెప్పారు. గతేడాది రూ. 3, 500 కోట్లు సైబర్ క్రైమ్ ద్వారా మోసం జరిగిందని వివరించారు. అయితే ఈ కేసుల్లో కేవలం 13 శాతం మేరకే రికవరీ అయిందన్నారు. సైబర్ క్రైమ్‌లో నగదు రికవరీ కావడం చాలా కష్టమనన్నారు. అయితే ఈ మోసాలపై అవగాహనం చాలా ముఖ్యమన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన వ్యక్తులు కావడంతో.. ఈ కేసులు దర్యాప్తు చేయడం చాలా కష్టతరంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.